కష్టమర్ల విశ్వాసానికి..
పారదర్శక విధానాలకు..
ప్రతిరూపం
MESARA
Infra Developers Limited

BNS
BHARAT NEWS SPECTRUM
ది న్యూ వాయిస్ ఆఫ్ న్యూ భారత్

కష్టమర్ల విశ్వాసానికి..
పారదర్శక విధానాలకు..
ప్రతిరూపం
MESARA
Infra Developers Limited

సంపుటి - 01 సంచిక -176 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ 08-07-2026 బుధవారం పేజీలు : 4

# బడుల మూసివేతపై భగ్గుమన్న మేధావులు




- బడుల మూసివేతపై అభ్యంతరం
- సీఎంకు మేధావుల లేఖ
- నిర్ణయం వెనక్కి తీసుకోవాలి
- విద్యాహక్కు ఉల్లంఘన
- గ్రామీణ విద్యపై ఆందోళన
- మూసివేతకు వ్యతిరేక స్వరం
- ప్రభుత్వ బడులు కాపాడాలి
- విద్యాభవిష్యత్తుపై హెచ్చరిక

**న్యూస్ డెస్క్, 07 జూలై (బీఎన్ఎస్):** తెలంగాణలోని 27,000 ప్రభుత్వ పాఠశాలల సంఖ్యను 4,000 లకు కుదించి, మిగిలిన బడులను మూసివేస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై రాష్ట్రవ్యాప్తంగా విద్యావేత్తలు, మేధావులు, పౌర సమాజం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు జూలై 07న జస్టిస్ బి. చంద్రకుమార్, జస్టిస్ రాధారాణి, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ నాగేశ్వర్, దేశపతి శ్రీనివాస్, గోరటి వెంకన్న సహా మంది ప్రముఖ విద్యావేత్తలు, న్యాయమూర్తులు, సామాజిక విశ్లేషకులు, పౌర సమాజ ప్రతినిధులు సంతకాలతో కూడిన ఒక సుదీర్ఘ బహిరంగ లేఖను ముఖ్యమంత్రికి సమర్పించారు. 23,000 పాఠశాలల మూసివేత ఆలోచనను తక్షణమే విరమించుకోవాలని, ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మిగతాది 2 లో..

# కాక్రోచ్ జనతా పార్టీ కి బిగ్ రిలీఫ్

- ఎక్స్ ఖాతాపై నిషేధం ఎత్తివేత
- కేంద్రానికి ఢిల్లీ హైకోర్టు ఆదేశం
- నీట్ పరీక్షలు ముగియడంతో ఊరట
- వ్యక్తీకరణ స్వేచ్ఛకు ప్రాధాన్యం
- విద్యార్థుల్లో గందరగోళమన్న కేంద్రం
- ఐటీ చట్టం కింద తాత్కాలిక ఆంక్షలు




**న్యూస్ డెస్క్, 07 జూలై (బీఎన్ఎస్):** వివాదాస్పద రాజకీయ/సోషల్ మీడియా గ్రూప్ 'కాక్రోచ్ జనతా పార్టీ' అధికారిక ఎక్స్ (ట్విట్టర్) ఖాతా పై విధించిన నిషేధాన్ని తక్షణమే ఎత్తివేయాలని ఢిల్లీ హైకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. జస్టిస్ స్వర్ణ కాంత శర్మ నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం ఈ మేరకు కీలక తీర్పునిచ్చింది. ప్రస్తుతం నీట్ పరీక్షల ప్రక్రియ ముగిసినందున, ఈ అకౌంట్‌ను ఇకపై కూడా బ్లాక్‌లో ఉంచాలన్న కేంద్ర ప్రభుత్వ ఆందోళనకు పెద్దగా ఆస్కారం లేదని న్యాయస్థానం అభిప్రాయపడింది.

# సింగరేణి కార్మికులకు గుడ్ న్యూస్




- తాడిచెర్ల-2 కోల్ బ్లాక్ కేటాయింపు
- నైనీ బ్లాక్‌తో రూ.75 వేల కోట్ల ఆదాయం
- 35-50 ఏళ్ల బొగ్గు నిల్వలు

# ఉగ్రవాదంతో పాక్ విలవిల

- వారంలో 50 మంది సైనికులు మృతి
- భద్రతా దళాలపై వరుస దాడులు
- గ్వాదర్‌లో ఘోర ఆత్మాహుతి దాడి
- రాజధానిలోనూ ఉగ్రవాదుల దాడి
- భద్రతా వైఫల్యంపై ప్రశ్నలు





**న్యూస్ డెస్క్, 07 జూలై (బీఎన్ఎస్):** ఒకప్పుడు భారత్‌పై తీవ్రమైన పగతో ఎలాగైనా మన దేశాన్ని సర్వనాశనం చేయాలని కంకణం కట్టుకొని పాముకు పాలు పోసి పెంచినట్లు పాకిస్థాన్ ఉగ్రవాదం అనే పెను భూతాన్ని చేరదీసి పెంచింది. ఇప్పుడు సీన్ కట్ చేస్తే అదే పాకిస్థాన్‌ను ఉగ్రవాదం కోరలు చాచి మింగేస్తోంది.

# బీజేపీనా.. బీఆర్ఎస్ ఏజెంటా?




- ఈటలపై పీసీసీ చీఫ్ ఫైర్
- ఎన్‌డీఎస్ఏ నివేదికే ఆధారం
- రెండు నాలుకల ధోరణి అంటూ విమర్శలు
- బీజేపీ-బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ ఆరోపణలు
- కేటీఆర్ నిపుణుడు కాదన్న మహేశ్

# ఏపీలో పేదలకు శుభవార్త




- 9 లక్షల దరఖాస్తులకు అర్హత
- పేదలకు సొంత ఇళ్లపై ఫోకస్
- గృహ నిర్మాణానికి ప్రభుత్వం వేగం
- కేంద్రంతో సమన్వయం కొనసాగుతోంది
- మరిన్ని ఇళ్ల మంజూరుకు కసరత్తు

# టీఆర్ఎస్ పేరు వివాదం




- కవితకు హైకోర్టు సంచలన ఆదేశం
- ఈసీ నోటీసులకు సమాధానం ఇవ్వాలి
- ప్రత్యామ్నాయ పేర్లు సూచించాలి
- ఎన్నికల సంఘం విధుల్లో
- జోక్యం కాదన్న కోర్టు
- టీఆర్ఎస్ పేరుపై అభ్యంతరాల ప్రస్తావన
- ఇరుపక్షాల వాదనలు నమోదు

**న్యూస్ డెస్క్, 07 జూలై (బీఎన్ఎస్):** తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ పేరు ఖరారు విషయంలో ఈసీ నోటీసులకు సమాధానం చెప్పాలని కల్వకుంట్ల కవితకు ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. టీఆర్ఎస్ పార్టీ పేరుపై పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయని అందువల్ల పార్టీ పేరు కోసం ప్రత్యామ్నాయ పేర్లు సూచించాలని కవితకు ఈసీ లేఖ రాసిన నేపథ్యంలో ఈసీ లేఖపై కవిత ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై మంగళవారం విచారణ జరిపినన న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించడం అంటే ఎన్నికల సంఘం విధుల్లో జోక్యం చేసుకోవడమే అవుతుందని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. కాబట్టి తాము ఇందులో జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసింది. జూన్ 23న ఎన్నికల సంఘం జారీ చేసిన నోటీసులకు సరైన రీతిలో సమాధానం ఇవ్వాలని కవితను ఆదేశించింది. ఈసీ లేవనెత్తిన అభ్యంతరాలన్నింటికీ ఈ సమాధానంలో వివరణ ఇవ్వాలని కోర్టు స్పష్టం చేసింది.

# కేరళను వణికించిన వయనాడ్ విపత్తు

- టన్నెల్ సైట్‌పై కొండచరియలు
- మట్టిలో చిక్కుకున్న కార్మికులు
- భారీగా ధ్వంసమైన యంత్రాలు
- ఎన్‌డీఆర్ఎఫ్ రంగంలోకి
- రెస్క్యూకు వర్షం అడ్డంకి
- పర్యాటకులపై ఆరా




**న్యూస్ డెస్క్, 07 జూలై (బీఎన్ఎస్):** గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మంగళవారం మధ్యాహ్నం కేరళలోని వయనాడ్‌లో భారీ విపత్తు సంభవించింది. మేప్పాడి సమీపంలోని కల్లాడి వద్ద ఒక్కసారిగా కొండచరియలు విరిగిపడటంతో, వయనాడ్ - మలప్పురం జిల్లాలను కలుపుతూ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అనాక్కాంపొయిల్-మేప్పాడి 'టన్నెల్ రోడ్ ప్రాజెక్ట్' సైట్ పూర్తిగా ధ్వంసమైంది

# డీఎంకే పిటిషన్‌పై సుప్రీం ఆగ్రహం

- సీఎం పర్యటనలను అడ్డుకోలేమన్న కోర్టు
- భావ ప్రకటనా స్వేచ్ఛకు ప్రాధాన్యం
- రాజకీయ వేదికగా కోర్టును మార్చొద్దు
- పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్టు
- జులై 10న కరూర్‌కు సీఎం విజయ్




**న్యూస్ డెస్క్, 07 జూలై (బీఎన్ఎస్):** తమిళనాడులోని గతేడాది జరిగిన కరూర్ జిల్లాలో తొక్కిసలాట ఘటన నేపథ్యంలో డీఎంకే దాఖలు చేసిన పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జోసెఫ్ విజయ్ జులై 10న తొలిసారి కరూర్ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ క్రమంలో తొక్కిసలాట మృతుల కుటుంబాలతో సీఎం కలవకుండా.. బహిరంగ ప్రకటనలు చేయకుండా నిరోధించాలని డీఎంకే చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తప్పుబట్టింది. ముఖ్యమంత్రి పర్యటనలను తాము నియంత్రించాలా..? అని జస్టిస్ కేవీ విశ్వనాథన్, జస్టిస్ అలోక్ ఆరాధేలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

# వరంగల్ కాంగ్రెస్‌లో రాజకీయ వేడి

## కడియంపై కొండా సురేఖ ఫిర్యాదు




# అవుట్‌సోర్సింగ్ వివరాల డిజిటలైజేషన్

- ఒకటో తేదీకే జీతాల లక్ష్యం
- డిజిటల్ గవర్నెన్స్‌కు ప్రత్యేక కమిటీ
- 100 రోజుల్లో నివేదిక సమర్పణ
- సీఎం రేవంత్ కీలక ఆదేశాలు
- ఉద్యోగుల డేటా ఒకే వేదికపై
- జీతాల చెల్లింపుల్లో పారదర్శకత

2 లో

# బడుల మూసివేతపై..భగ్గుమన్న మేధావులు

మొదటి పేజీ తరువాయి



జూన్ 6వ తేదీన బెంగళూరులో జరిగిన ఒక చర్చా కార్యక్రమంలో ముఖ్యమంత్రి చేసిన ఈ ప్రకటన తీవ్ర విద్యా, సామాజిక పరిణామాలకు దారితీస్తుందని లేఖలో హెచ్చరించారు.

విద్యాహక్కు చట్టం ఉల్లంఘన..

రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఏ, విద్యా హక్కు చట్టం ప్రకారం పిల్లలందరికీ ఉచిత, నిర్బంధ విద్యనందించడం ప్రభుత్వ కనీస బాధ్యత అని మేధావులు గుర్తుచేశారు. ఈ నిర్ణయం అమలులోకి వస్తే రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలలో దాదాపు 500 గ్రామాల్లో ప్రాంతాలకు బడులు దూరమైతే రవాణా, భద్రతా కారణాల వల్ల బడులు శాశ్వతంగా మూతపడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. బడుగు, బలహీన వర్గాల పిల్లలు, ముఖ్యంగా ఆడపిల్లలు చదువు మధ్యలోనే ఆపేసి బాల కార్మికులుగా మారే ప్రమాదం ఉందని, ఇది దేశ చరిత్రలోనే అత్యంత తిరోగమన చర్యగా మిగిలిపోతుందని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో వాగ్దానాల ఉల్లంఘన..

ఎన్నికల మేనిఫెస్టోలో విద్యపై పెట్టి ఖర్చు, భవిష్యత్తుపై పెట్టుబడి అని పేర్కొంటూ బడ్జెట్లో విద్యకు 15% నిధులు కేటాయిస్తామని కాంగ్రెస్ వాగ్దానం చేసినప్పటికీ, ప్రస్తుతం కేటాయింపులు చేసిన దాఖలాలు లేవని లేఖలో ఎండగట్టారు. గత ప్రభుత్వం మూసివేసిన 6,000 పాఠశాలలను మెరుగైన సదుపాయాలతో తిరిగి తెరుస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు ఏకంగా 2,000 పాఠశాలలను మూసివేయాలని తలపెట్టడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ బడులలో జీరో ఎనోట్మెంట్ ఏర్పడటానికి పాలకుల నిర్లక్ష్యం విద్యాశాఖలో పర్యవేక్షణ లోపమే ప్రధాన కారణమని మేధావులు లేఖలో గణాంకాలతో సహా వివరించారు.

తక్షణమే చేపట్టవలసిన చర్యలు..

-బడుల మూసివేత ప్రకటనను తక్షణమే ఉపసంహరించుకోవాలి.

-అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తక్షణమే పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టి, ప్రతీ చిన్నగ్రామంలో ప్రాథమిక పాఠశాలను కొనసాగించాలి.

-అన్ని బడులలో అవసరమైన తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు, డిజిటల్ పనులు సమకూర్చాలి.

-ఖాళీగా ఉన్న అన్ని బోధన, బోధనేతర పోస్టులను భర్తీ చేయాలి. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించరాదు.

- ప్రైవేటు పాఠశాలలను అదుపు చేసేందుకు జీవో నెంబర్ 1ను పకడ్బందిగా అమలు చేయాలి.

-ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోకపోతే తెలంగాణ సమాజ భవిష్యత్తు ప్రశ్నార్థ మవుతుందని, కావున ముఖ్యమంత్రి తమ నిర్ణయాన్ని తక్షణమే పునఃసమీక్షించుకోవాలని లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

# కేరళను వణికించిన వయనాడ్ విపత్తు



న్యూస్ డెస్క్, 07 జూలై (బీఎన్ఎస్): గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మంగళవారం మధ్యాహ్నం కేరళలోని వయనాడ్‌లో భారీ విపత్తు సంభవించింది. మేప్పాడి సమీపంలోని కల్లాడి వద్ద ఒక్కసారిగా కొండచరియలు విరిగిపడటంతో, వయనాడ్ - మలప్పురం జిల్లాలను కలుపుతూ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అనాక్కాంపొయిల్-మేప్పాడి 'టన్నెల్ రోడ్ ప్రాజెక్ట్' సైట్ పూర్తిగా ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో నిర్మాణ సంస్థకు చెందిన కార్యాలయ కంటైనర్లు, కార్మికుల బస్సులు, కార్లు, జేసీబీలు వంటి భారీ యంత్రాలు పూర్తిగా మట్టి దిబ్బల కింద సమాధి అయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో పనుల్లో ఉన్న సుమారు 30 నుంచి 50 మంది వరకు కార్మికులు మట్టి శిథిలాల కింద చిక్కుకుని ఉండవచ్చని రెస్క్యూ అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. స్థానికులు తక్షణమే స్పందించి ముగ్గురు కార్మికులను ప్రాణాలతో కాపాడగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడటంతో వారిని హారిసన్ మలయాళం ఎస్టేట్ ఆసుపత్రికి తరలించారు.

ఈ ఘోర ప్రమాదం పై కేరళ ముఖ్యమంత్రి వీడీ సతీశన్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షించగా.. రాష్ట్ర మంత్రులు ఈ సమాచారం అందిన వెంటనే కల్పెట్టా ఫైర్ సర్వీసెస్, కల్పితార్ రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌తో పాటు కోజికోడ్ నుండి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి యుద్ధప్రాతిపదికన రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. అయితే, భారీ వృక్షాలు కూలిపోవడం, మీనాక్షి బ్రిడ్జ్ సమీపంలోని చిన్న నది ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ ప్రాంతంలో కొన్ని ఇళ్లతో పాటు హోమ్‌స్టేలు కూడా ఉండటంతో, వర్షాల సీజన్ కారణంగా ఎవరైనా పర్యాటకులు కూడా మట్టి శిథిలాల కింద చిక్కుకున్నారా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు.

# కాక్రోచ్ జనతా పార్టీ కి బిగ్ రిలీఫ్

మొదటి పేజీ తరువాయి




విద్యార్థులను గందరగోళానికి గురిచేశారన్న ఎస్‌జీఐ..

విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఐ) తుషార్ మెహతా కోర్టుకు తమ వాదనలు వినిపించారు. నీట్ ఎగ్జామ్ సమయంలో ఈ పార్టీ అకౌంట్ ద్వారా వచ్చిన పలు పోస్టులు, ప్రచారాలు పరీక్ష రాసే లక్షలాది మంది విద్యార్థులను, వారి తల్లిదండ్రులను తీవ్ర గందరగోళానికి, ఆందోళనకు గురి చేసేవిగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. శాంతిభద్రతలు, పరీక్షల పారదర్శకతను దృష్టిలో ఉంచుకునే ఐటీ చట్టం కింద ఆ ఖాతాను తాత్కాలికంగా బ్లాక్ చేయాల్సి వచ్చిందని వివరించారు. అయితే, పరీక్షల ఘట్టం ముగిసిపోవడంతో వ్యక్తీకరణ స్వేచ్ఛను పరిగణనలోకి తీసుకుని సదరు 'X' అకౌంట్‌పై ఉన్న సస్పెన్షన్‌ను తొలగించాలని హైకోర్టు స్పష్టం చేసింది.

# సింగరేణి కార్మికులకు గుడ్ న్యూస్

న్యూస్ డెస్క్, 07 జూలై (బీఎన్ఎస్) కేంద్ర ప్రభుత్వం సింగరేణి కి అనేక సహాయ సహకారాలు అందజేస్తోందని.. బొగ్గు ఉత్పత్తిని మరింత పెంచుకోవాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇవాళ ఆయన ఢిల్లీలో మాట్లాడుతూ.. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ సింగరేణికి వచ్చేలా చొరవ తీసుకున్నామని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో జరిగే బొగ్గు వేలం పాటలో పాల్గొనేందుకు తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు. మరో 35 ఏళ్లకు సరిపడే బొగ్గు నిల్వలు నైనీ కోల్ బ్లాక్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. దీంతో సిగరేణికి రూ.75 వేల కోట్ల రెవెన్యూ వచ్చే అవకాశం ఉందన్నారు. తెలంగాణలో లక్షలాది గుండెచప్పుడు సింగరేణి అని తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులను ఆయన మరో గుడ్ న్యూస్ చెప్పారు. తాడిచెర్ల-2 కోల్ బ్లాక్ సింగరేణికే ఇస్తున్నామని.. అందుకు ప్రధాని కూడా అంగీకరించారని తెలిపారు. తాడిచెర్ల-2లో 182 మి.టన్నుల బొగ్గు ఉత్పత్తికి అవకాశముందన్నారు. మరో 40 నుంచి 50 ఏళ్లపాటు బొగ్గు ఉత్పత్తి చేయవచ్చని స్పష్టం చేశారు. అదే విషయంపై నిర్ణయం కూడా తీసున్నామని వెల్లడించారు. ఇది సింగరేణికి ఎంతో ఉపయోగకరంగా మారబోతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు.

# బీజేపీనా.. బీఆర్ఎస్ ఏజెంటా?

న్యూస్ డెస్క్, 07 జూలై (బీఎన్ఎస్): భేషజాలకు పోకుండా రాష్ట్ర ప్రభుత్వం కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయాలని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ నిన్న చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. ఈటల రాజేందర్ మాట్లాడుతుంటే ఆయన బీజేపీ నేతలా మాట్లాడుతున్నారో, లేక బీఆర్ఎస్ ఏజెంట్‌లా మాట్లాడుతున్నారో ప్రజలకే అర్థం కావడం లేదని దుయ్యబట్టారు. కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీళ్లు తీయొద్దని కేంద్ర ప్రభుత్వ పరిధిలోని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీనే చెప్పిందన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా నీళ్లు విడుదల చేయొద్దని నిషేధించింది కేంద్ర ప్రభుత్వ సంస్థేనన్నారు. ఈటల రాజేందర్ ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని అడిగి రావాలనన్నారు.

రెండు నాలుకల ధోరణి ఏంటి?:

ఈటల రాజేందర్ ఈ రెండు నాలుకల ధోరణి ఏంటి? అని ప్రశ్నించారు. ఆయన మాటల్లో బీజేపీ లైన్ ఉందా, బీఆర్ఎస్ స్క్రిప్ట్ ఉందా అనేది తెలంగాణ సమాజం గమనిస్తోందన్నారు. బీఆర్ఎస్, బీజేపీలు రెండూ ఒకటే అని మేము మొదటి నుంచి చెప్తూనే ఉన్నాం. ఇప్పుడు అది వంద శాతం నిజమని తేలిపోయిందన్నారు. ఢిల్లీలో దోస్తీ... గల్లీలో కుస్తీ అన్నట్టుంది వీరి వ్యవహారం కొనసాగుతోందని ప్రజా క్షేత్రంలో బీజేపీ, బీఆర్ఎస్ ఆడుతున్న ఈ కపట నాటకాలను కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల ముందు ఖచ్చితంగా ఎండగడుతుందన్నారు. ఇక కేటీఆర్ టెక్నికల్ ఎక్స్‌పర్ట్ కాదని అసలైన ఎక్స్‌పర్ట్స్ ఎన్డీఎస్ఏ వాళ్లేనన్నారన్నారు.

# అవుట్‌సోర్సింగ్ వివరాల డిజిటలైజేషన్



న్యూస్ డెస్క్, 07 జూలై (బీఎన్ఎస్): ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు అందించేందుకు వివిధ విభాగాలలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, జీతాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలను డిజిటలైజ్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ఇవాళ సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం చెల్లింపులు చేసినా సమయానికి ఉద్యోగులకు జీతాలు చెల్లించని కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

100 రోజుల్లో నివేదిక సమర్పించాల్సిందే:

డిజిటల్ గవర్నెన్స్‌పై పూర్తిస్థాయి కసరత్తు చేసేందుకు ఒక ప్రత్యేక కమిటీని నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కమిటీ రాబోయే 100 రోజుల్లోగా తన సమగ్ర నివేదికను సమర్పించి, ఈ ప్రక్రియను ఒక కొలిక్కి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గడువు విధించారు. డిజిటల్ గవర్నెన్స్ దిశగా ప్రణాళికలు సిద్ధం చేసి, అవసరమైన చట్టాలను రూపొందించాలన్నారు. పరిపాలన వ్యవస్థను పూర్తి స్థాయిలో డిజిటలైజ్ చేస్తూ ముందుకు వెళ్లాలని ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేర్చేందుకు డిజిటల్ గవర్నెన్స్ ముఖ్యం అన్నారు.

# టీఆర్ఎస్ పేరు వివాదం..

# కవితకు హైకోర్టు సంచలన ఆదేశం

మొదటి పేజీ తరువాయి


కోర్టులో ఇరుపక్షాల వాదనలు:

విచారణ సందర్భంగా 'తెలంగాణ రక్షణ సమితి' (టీఆర్ఎస్) పేరు రిజిస్ట్రేషన్‌పై తీవ్రమైన అభ్యంతరాలు వచ్చాయని కోర్టు ప్రస్తావించింది. అయితే, కవిత తరఫు న్యాయవాదులు ఈ వాదనను తోసిపుచ్చారు. పార్టీ పేరుపై ఎలాంటి అభ్యంతరాలు రాలేదని కోర్టుకు తెలిపారు. అంతేకాకుండా, ఈ విషయంలో వ్యక్తిగతంగా వాదనలు వినిపించేందుకు ఎన్నికల సంఘం అవకాశం ఇవ్వలేదని కవిత న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కాగా, తాము అన్ని నిబంధనల ప్రకారమే నడుచుకున్నామని ఎన్నికల సంఘం తరఫు న్యాయవాదులు కోర్టుకు వెల్లడించారు.

ప్రత్యామ్నాయ పేర్లు ఇవ్వండి:

వాదనలు విన్న అనంతరం ఢిల్లీ హైకోర్టు కీలక సూచన చేసింది. 'తెలంగాణ రక్షణ సమితి' అనేది పాత టీఆర్ఎస్ పార్టీ పేరును పోలి ఒకేలా కనిపిస్తోందని అభిప్రాయపడింది. అలాగే 'తెలంగాణ రక్షణ సేన' అనే పేరు కూడా పాత టీఆర్ఎస్ అర్థం వచ్చేలాగే ఉందని పేర్కొంది. అందువల్ల ఈసీ లేవనెత్తిన అభ్యంతరాలకు గడువులోగా సమాధానం ఇవ్వడంతో పాటు, పార్టీ పేరు కోసం కొన్ని ప్రత్యామ్నాయ పేర్లను ఎన్నికల సంఘానికి సమర్పించాలని కవితకు ఢిల్లీ హైకోర్టు సూచించింది.

# డీఎంకే పిటిషన్‌పై సుప్రీం ఆగ్రహం



న్యూస్ డెస్క్, 07 జూలై (బీఎన్ఎస్): తమిళనాడులోని గతేడాది జరిగిన కరూర్ జిల్లాలో తొక్కిసలాట ఘటన నేపథ్యంలో డీఎంకే దాఖలు చేసిన పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జోసెఫ్ విజయ్ జులై 10న తొలిసారి కరూర్ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ క్రమంలో తొక్కిసలాట మృతుల కుటుంబాలతో సీఎం కలవకుండా.. బహిరంగ ప్రకటనలు చేయకుండా నిరోధించాలని డీఎంకే చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తప్పుబట్టింది. ముఖ్యమంత్రి పర్యటనలను తాము నియంత్రించాలా..? అని జస్టిస్ కేవీ విశ్వనాథన్, జస్టిస్ అలోక్ ఆరాధేలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశ పౌరులందరికీ భావ ప్రకటనా స్వేచ్ఛ ఉంటుందని.. దానిపై తాము ఆంక్షలు విధించాలా..? అంటూ నిలదీసింది.

కరూర్ తొక్కిసలాట ఘటనపై తాము స్వయంగా సీబీఐ విచారణకు ఆదేశించామని, అలాంటప్పుడు రాజకీయ ప్రత్యర్థి పిటిషన్‌ను ఎలా అంగీకరిస్తామని కోర్టు ప్రశ్నించింది. సుప్రీంకోర్టును రాజకీయ వేదికగా మార్చొద్దని డీఎంకేను హెచ్చరించింది. అయితే, ఈ కేసులో విజయ్ కూడా నిందితుడేనని డీఎంకే తరఫు లాయర్ వాదించారు. సీబీఐ విచారణ జరుగుతున్నందున ఆయన సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని అన్నారు. కానీ, దీనిపై నమోదుచేసిన రెండు ఎఫ్ఐఆర్‌లలో విజయ్‌ని నిందితుడిగా పేర్కొనలేదని చెబుతూ పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టేసింది.

జులై 10న కరూర్‌లో పర్యటించనున్న తమిళనాడు సీఎం విజయ్.. మృతుల కుటుంబాలను కలిసి ఓదార్చనున్నారు. వారికి కారుణ్య నియామకాలు, ఆర్థిక సహాయం అందజేయనున్నారు. ఈ నేపథ్యంలోనే విజయ్ పర్యటనకు అనుమతి ఇవ్వొద్దని ప్రతిపక్ష డీఎంకే సుప్రీం కోర్టుకు వెళ్లింది. గతేడాది సెప్టెంబరులో విజయ్ కరూర్ పర్యటన సందర్భంగా తొక్కిసలాట చోటుచేసుకుని 41 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.

కాగా, కరూర్ తొక్కిసలాటపై 'లెక్క తేల్చుకోవాలి' అని తమిళగ వెట్రి కళగం (టీవీకే) నేత, మంత్రి ఆదవ్ అర్జున జులై 2న చేసిన ప్రకటనలో పేర్కొన్నారని ఆరోపిస్తూ, ప్రతిపక్ష పార్టీ కూడా ఆయనపై అభ్యంతరం వ్యక్తం చేసింది. తొక్కిసలాట జరిగిన సమయంలో అధికారంలో ఉన్న డీఎంకే, 'పోలీసుల ద్వారా కరూర్ ప్రజలను చంపేసింది' అని ఆయన అన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మార్చిలో సీబీఐ విచారణకు విజయ్ హాజరయ్యారు. తొక్కిసలాట జరిగిన ఒక నెల తర్వాత, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కేంద్ర దర్యాప్తు సంస్థ ఈ విచారణను చేపట్టింది. ఈ సమయంలో టీవీకే "మా నాయకుడు విచారణకు సహకరిస్తారు. దీనివల్ల నిజం బయటపడుతుందని మేము ఆశిస్తున్నాం" అని ప్రకటన చేసింది. అయితే, కుట్రపూరితంగా అప్పుడు అధికారంలో ఉన్న డీఎంకే సరైన భద్రత చర్యలను చేపట్టలేదని టీవీకే ఆరోపిస్తోంది.

# ఏపీలో పేదలకు శుభవార్త

## 9 లక్షలకు పైగా ఇళ్ల దరఖాస్తులకు అర్హత



న్యూస్ డెస్క్, 07 జూలై (బీఎన్ఎస్): ఆంధ్రప్రదేశ్‌లో పేదలకు గృహ వసతి కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు మంత్రి కొలుసు పార్థసారథి.. ఈ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం కూడా సహాయ సహకారాలు అందిస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కార్యాచరణను వేగవంతం చేస్తోంది. మంత్రి పార్థసారథి వెల్లడించిన వివరాల ప్రకారం, గత టీడీపీ ప్రభుత్వ హయాంలో దాదాపు 8 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి అయ్యింది. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు అధిక నిధులు కేటాయించి ఇళ్ల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసినట్లు తెలిపారు..

2019-24 మధ్య 6 లక్షల ఇళ్ల నిర్మాణం


2019 నుంచి 2024 మధ్య కాలంలో రాష్ట్రంలో సుమారు 6 లక్షల ఇళ్ల నిర్మాణం మాత్రమే జరిగినట్లు పేర్కొన్నారు పార్థసారథి.. దీంతో గృహ నిర్మాణ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని భావిస్తోంది. అయితే, పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించగా, 10 లక్షలకు పైగా దరఖాస్తులు అందాయి. వీటిలో పరిశీలన అనంతరం 9 లక్షలకు పైగా దరఖాస్తులు అర్హత సాధించినట్లు వెల్లడించారు.

కేంద్రం నుంచి మరిన్ని ఇళ్ల మంజూరుపై దృష్టి

అర్హులైన ప్రతి కుటుంబానికి గృహం అందించేందుకు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం కొనసాగిస్తున్నట్లు తెలిపారు మంత్రి పార్థసారథి... త్వరలో కేంద్రం నుంచి మరిన్ని ఇళ్ల మంజూరు పొందేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తామని వెల్లడించారు.. రాష్ట్రంలోని పేదలకు సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం గృహ నిర్మాణ కార్యక్రమాన్ని విస్తరిస్తోంది. కేంద్ర సహకారంతో మరిన్ని ఇళ్లు మంజూరు చేయించి అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు మంత్రి కొలుసు పార్థసారథి

# ఉగ్రవాదంతో పాక్ విలవిల

మొదటి పేజీ తరువాయి



జూలై 1 నుంచి జూలై 7 మధ్య కేవలం ఏడు రోజుల్లోనే వివిధ ప్రావిన్సులలో జరిగిన చిన్న, పెద్ద దాడుల్లో 50 మందికి పైగా పాక్ భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోవడం సంచలనం సృష్టిస్తోంది. మిలిటరీ స్థావరాలు, పోలీస్ పోస్టులు, కోస్ట్ గార్డ్ క్యాంపులపై ఉగ్రవాదులు తెగబడి దాడులు చేయడంతో పాక్ ప్రభుత్వం, సైన్యం వణికిపోతున్నాయి. ఇదే సమయంలో ఆ దేశ సైనిక అధికారులు అనుసరిస్తున్న వ్యూహాలపై కూడా తీవ్ర ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

వారం రోజుల్లో జరిగిన భయానక దాడులు ఇవే..

జూలై 1 (ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా): కోహట్-హంగూ రహదారిపై ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఒక పోలీసు అధికారి మరణించారు.

జూలై 2 (బజౌర్ - మహమ్మద్ జిల్లా): బజౌర్ ప్రాంతంలో ఒక ఫ్రాంటియర్ కార్ప్స్ సైనికుడు, అలాగే మహమ్మద్ జిల్లాలో జరిగిన దాడిలో ఇద్దరు పోలీసులు ప్రాణాలు కోల్పోయారు.

జూలై 3 (గ్వాదర్ పోర్ట్ - భారీ ఆత్మాహుతి దాడి): బలూచిస్థాన్‌లోని గ్వాదర్ పోర్ట్ సమీపంలో ఉన్న పాకిస్థాన్ కోస్ట్ గార్డ్ క్యాంపుపై బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ అత్యంత ఘోరమైన ఆత్మాహుతి దాడికి పాల్పడింది. పేలుడు పదార్థాలతో నిండిన ట్రక్కును నేరుగా క్యాంపులోకి దూకించి పేల్చివేయడంతో.. 30 మంది కోస్ట్ గార్డ్ సిబ్బంది అక్కడికక్కడే మరణించగా, మరో 16 మంది తీవ్రంగా గాయపడ్డారు.

జూలై 5 (ఇస్లామాబాద్ - సర్జికల్ స్ట్రైక్): సాక్షాత్తూ రాజధాని ఇస్లామాబాద్‌లోనే ఉగ్రవాదులు సర్జికల్ స్ట్రైక్‌కు పాల్పడ్డారు. ఈ దాడిలో పాకిస్తాన్ వైమానిక దళానికి చెందిన గ్రూప్ కెప్టెన్ అసిమ్ తారిఖ్ హతమవ్వడం అక్కడి రక్షణ లోపాలను ఎత్తిచూపుతోంది. ఈ దాడికి తామే బాధ్యులమని తెహ్రిక్-ఎ-తాలిబన్ పాకిస్థాన్ అధికారికంగా ప్రకటించింది.

జూలై 7 (బలూచిస్థాన్): జియారత్ జిల్లాలో పోలీసులను లక్ష్యంగా చేసుకుని జరిగిన తాజా దాడిలో 16 మంది పోలీసులు మరణించారు.

ఉగ్ర నీడలో పాక్ భద్రత..

భద్రతా దళాలపై వరుసగా జరుగుతున్న ఈ దాడులు పాకిస్థాన్‌లో శాంతిభద్రతలు ఎంత దారుణంగా క్షీణించాయో స్పష్టం చేస్తున్నాయని అంతర్జాతీయ మీడియా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. గతంలో 2024 ఏడాదిలోనే పాకిస్థాన్‌లో రికార్డు స్థాయిలో 1,099 ఉగ్రవాద దాడులు నమోదు కాగా.. ప్రస్తుత 2025-2026 నాటికి ఈ సంఖ్య మరింత గణనీయంగా పెరిగిపోతోందని నివేదికలు అంచనా వేస్తున్నాయి. నాడు ఇతర దేశాలను దెబ్బతీయడానికి పెంచి పోషించిన ఉగ్రవాద భస్మాసురుడే.. నేడు సొంత సైన్యాన్ని కాటేస్తూ పాకిస్తాన్‌ను సర్వనాశనం చేస్తున్నాడని రక్షణ రంగ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# వరంగల్ కాంగ్రెస్‌లో రాజకీయ వేడి

# కడియంపై కొండా సురేఖ ఫిర్యాదు




న్యూస్ డెస్క్, 07 జూలై (బీఎన్ఎస్): తెలంగాణ కాంగ్రెస్ లో మరోసారి మంత్రి కొండా సురేఖ వర్సెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మధ్య విభేదాలు భగ్గుమంటున్నాయి. తన శాఖలో కడియం శ్రీహరి జోక్యం చేసుకోవడం పట్ల ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిన్న దేవాదాయ కమిషనర్ ఆఫీసులో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని నా ఆఫీసులో నాకు తెలియకుండా నా శాఖ అధికారులతో రివ్యూ చేయడం ఏంటని సురేఖ మండిపడ్డారు. ఈ మేరకు కడియం శ్రీహరి తీరుపై ఏకంగా కాంగ్రెస్ అధిష్టానానికి మంత్రి ఫిర్యాదు చేయడంతో ఇద్దరి మధ్య పొలిటికల్ కుమ్ములాట హాట్ టాపిక్ గా మారింది.

ఈ మధ్య సయోధ్య ఇంతలోనే..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా రాజకీయ వ్యవహారం సాగుతోంది. ఈ క్రమంలో ఇద్దరి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరడంతో గతంలో పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు. ఆ క్రమంలో మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళిపై కడియం శ్రీహరి తో పాటు ఉమ్మడి వరంగల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కొందరు ఏకంగా రాష్ట్ర నేతలకు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంలో కొండామురళి టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఎదుట హాజరు కూడా అయ్యారు. ఈ రెండు వర్గాల మధ్య వివాదం ముదిరి పార్టీకి డ్యామేజ్ చేయబోతోందని భావించిన పార్టీ పెద్దల గాంధీ భవన్ వేదికగా జోక్యం చేసుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య ఇప్పుడిప్పుడే వీరి మధ్య సయోధ్య కుదిరి వివాదం సద్దుమణిగిందని అంతా భావిస్తున్న తరుణంలో తాజాగా కడియం శ్రీహరిపై మంత్రి కొండా సురేఖ ఏఐసీసీకి ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది. తాజా పరిణామాలు తెలంగాణ కాంగ్రెస్?లో ఎలాంటి పరిస్థితులకు దారి తీయబోతున్నాయో మరి!.

# ఎస్పీ నచికేత్ ఆదేశాలతో కడపలో

## " స్టాప్,ఫేస్ వాష్ అండ్ గో "

బిఎన్ఎస్ న్యూస్ కడపజిల్లా జూలై 07:

జిల్లాలో ఎస్పి నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కొనసాగుతోన్న "స్టాప్,ఫేస్ వాష్ అండ్ గో " కార్యక్రమంలో జిల్లాలో రహదారులపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా చేపట్టిన "స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో " కార్యక్రమం కొనసాగుతోంది. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ముందస్తు చర్యలలో భాగంగా పోలీసు అధికారులు తమ సిబ్బందితో అర్ధరాత్రి దాటాక లారీలు, బస్సులు, వ్యాన్లు, కార్లు, తదితర వాహనాల డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపుతున్నారు.




లారీలు, కార్లు, వ్యాన్లు, బస్సులు, తదితర వాహనాలు నడిపే సమయంలో తమ కుటుంబ సభ్యుల గురించి ఆలోచించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని డ్రైవర్లకు పోలీసు అధికారులు సూచించారు.

# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కమిషనర్

**జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కమిషనర్**

బిఎన్ఎస్ న్యూస్ కడపజిల్లా జూలై 07: కడప నగరపాలక సంస్థ కేఎంసి నూతన కమిషనర్గా పి. భవాని ప్రసాద్ సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన జిల్లా కలెక్టర్ డా. చెరుకూరి శ్రీధర్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారి మార్గదర్శకాలను స్వీకరించారు. అనంతరం సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావనను కూడా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్ భవాని ప్రసాద్ మాట్లాడుతూ.. కడప నగరాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడంతో పాటు ప్రజలకు నాణ్యమైన, వేగవంతమైన పౌర సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరిస్తూ నగరాన్ని మరింత పరిశుభ్రంగా, అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు అన్ని శాఖలతో సమన్వయంగా పనిచేస్తామని కమిషనర్ భవాని ప్రసాద్ పేర్కొన్నారు...



# ఎ.బి. క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ప్రారంభించిన మెట్ల




అమలాపురం (బీఎన్ఎస్ )జూలై :7అల్లాడ భాష్యకారుల క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ప్రారంభించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు

ఈ కార్యక్రమంలో అల్లాడ శరత్ బాబు, అల్లాడ అశోక్ వర్ధన్ ఆయనతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా

మెట్ల రమణబాబు మాట్లాడు తూ ప్రతిష్ఠాత్మక లీగ్లో 24 జట్లు, 240 మంది ఆటగాళ్లు పాల్గొంటున్నారు. మొత్తం 5 రోజుల పాటు జరిగే ఈ క్రికెట్ మహోత్సవం క్రీడాస్ఫూర్తి, ఐక్యత, యువతలో ప్రతిభను ప్రోత్సహించే వేదికగా నిలవనుందన్నారు.

# ఏక్ పెడ్ మా కే నామ్

నల్లగొండ (బీఎన్ఎస్):

ప్రతి విద్యార్థి తన తల్లి పేరుతో ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ, హరితహారం విస్తరణ, విద్యార్థుల్లో ప్రకృతి పట్ల బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ (బీ+జ), జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న "ఏక్ పెడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో మొక్కను నాటడం) -- ాశీఆఅస్త్ర్ శీ +తీశీఆఅస్త్ర 2026" జాతీయ విద్యార్థి పర్యావరణ పోటీ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ను కలెక్టర్ ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, . "ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యతాభావం పెరుగుతుందని తెలిపారు. ప్రతి పాఠశాలలో కనీసం 10 పండ్ల మొక్కలు, ఇతర మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.. తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ జాతీయ స్థాయి పర్యావరణ పోటీలలో పాఠశాల, కళాశాల విద్యార్థులు, పరిశోధకులు, సాధారణ పౌరులు కూడా పాల్గొని మొక్కలు నాటడం, సీడ్ బాల్స్ తయారీ, పర్యావరణ అవగాహన కార్యక్రమాలతో తమ ఫోటోలను అప్లోడ్ చేయడం ద్వారా పోటీలో పాల్గొనవచ్చని వివరించారు.




# వికసిత్ భారత్ ద్వారా సేవా కార్యక్రమాలలో పాల్గొనాలి

## ఎంజియు రిజిస్ట్రార్ అంజిరెడ్డి

నల్లగొండ (బీఎన్ఎస్):

భారత్ అభివృద్ధి పథంలో నడవాలి అంటే యువత భాగస్వామ్యం అవసరమనీ మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి అన్నారు.. ఇందుకోసం విద్యార్థులు అంతా వికసిత్భారత్ నమోదు కార్యక్రమంలో తమ పేర్లు నమోదు చేసుకుని సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.. మై భారత్ సంస్థ చేపట్టిన వికసిత్ ప్రచార కార్యక్రమాల్ భాగంగా యూనివర్సిటీ విద్యార్థుల సమక్షంలో వికసిత్ బారత్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ అంజిరెడ్డి మాట్లాడుతూ... . విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకొని సేవా కార్యక్రమాలలో నిమగ్నమవ్వాలన్నారు. మై భారత్ ఆధ్వర్యంలో నిర్వహించే వివిధ కార్యక్రమాలలో భాగస్వాములై దేశ ప్రగతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. జాతీయ సేవా పథకం గ్రామాలలో చేపట్టే కార్యక్రమాలలో మై భారత్ యువతను సైతం భాగస్వాములను చేసి సామాజిక అంశాలపై చర్చించాలని పిలుపునిచ్చారు.




# పోగాకు రైతుకు అండగా వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ..

జంగారెడ్డిగూడెం (బీఎన్ఎస్)జూలై :7 పొగాకుకి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ జంగారెడ్డిగూడెంలో వైయస్ఆర్సీపీ, వామపక్ష పార్టీలు,పోగాకు రైతుల ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ నుంచి వెయ్యి ట్రాక్టర్లలతో భారీ ర్యాలీ నిర్వహించారు. భారీగా రైతులు, రైతు కూలి పాల్గొన్నారు. అనంతరం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తూర్పుగోదావరి జిల్లా వై. సి. పి అధ్యక్షులు చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీల డిమాండ్లపై వినతి

**-జులై 10వతేదిన జరిగే ఆందోళనను విజయవంతం చేయాలి**

**-సీఐటీయూ జిల్లా కార్యదర్శి పంచేటి శ్రీనివాసులు పిలుపు**

నెల్లూరు జిల్లా రాపూరు (బి.యన్.యస్): -అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు కనీస వేతనం రూ.26 వేలతో పాటు పెన్షన్, పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 10న జిల్లా కలెక్టరేట్ల వద్ద జరిగే ఆందోళనను విజయవంతం చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలోని ఎ.పి. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిలుపునిచ్చింది.ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాపూరు ఐసీడీయస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ మాల్యాద్రికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి పంచేటి శ్రీనివాసులు, రాపూరు,ప్రాజెక్ట్ కార్యదర్శి ప్రమీలమ్మ,వినతి పత్రం సమర్పించారు. అనంతరం అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పెద్ద సంఖ్యలో జులై 10న నెల్లూరు కలెక్టరేట్ లో ముట్టడిలో పాల్గొనాలని కోరారు



# స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనలో భాగంగా జీడీడీపీ, జీఎండీపీపై జిల్లా స్థాయి అధికారులకు ప్రత్యేక శిక్షణ

నెల్లూరు జిల్లా నెల్లూరు కలక్టరేట్ (బి.యన్ యస్): -స్వర్ణాంధ్ర 2047 విజన్లో భాగంగా రాష్ట్రాన్ని 2047 నాటికి రూ.308 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడంతో పాటు తలసరి ఆదాయాన్ని రూ.55 లక్షలకు పెంచే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్యాచరణను వేగవంతం చేసింది. ఈ లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన స్థానిక ఆర్థిక గణాంకాల అంచనాలు, వివిధ రంగాల పనితీరుపై అధికారుల్లో అవగాహన పెంపొందించేందుకు గ్రాస్ డిస్ట్రిక్ట్ డొమెస్టిక్ ప్రొడక్ట్ (+ఐఐూ), గ్రాస్ మండల్ డొమెస్టిక్ ప్రొడక్ట్ (+వీఐూ) అంచనా విధానాలపై రాష్ట్ర ప్రభుత్వం సామర్థ్య పెంపొందింపు శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

ఈ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లాలో జూలై 2 నుంచి 16వ తేదీ వరకు వివిధ స్థాయిల్లో శిక్షణా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా శాఖాధిపతుల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి హైదరాబాద్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ ఎమిరిటస్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ బండి కామయ్య ముఖ్య వనరుల వ్యక్తిగా హాజరై స్వర్ణాంధ్ర 2047 విజన్, జీఎస్డీపీ, జీడీడీపీ, జీఎండీపీ అంచనా విధానాలు, 645 కీలక పనితీరు సూచికల (ఖూ×ూ) పరస్పర అనుసంధానం, విశ్లేషణ తదితర అంశాలపై అధికారులకు సవివరంగా శిక్షణ అందించారు.

అలాగే జూలై 2 నుంచి 16 వరకు జిల్లాలో శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్న పాప్లే ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు సౌరభ్, లీలా రాణి, రవీంద్ర, సచిన్, శిరీషలు కూడా ప్రొఫెసర్ బండి కామయ్యతో కలిసి అధికారులకు ప్రాయోగిక అవగాహన కల్పించారు.



ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధిపతులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ (ఇన్చార్జి) టి. లక్ష్మీ నరసింహులు, స్టాటిస్టికల్ ఆఫీసర్ ఎస్.వి. శ్యామ్ కుమార్ సమన్వయం చేశారు.

# దేశంలో 21.49 లక్షల మందికి పైగా హెచ్ఐవీ బాధితులు

విశాఖపట్నం :

భారతదేశంలో హెచ్ఐవీ కేసులకు సంబంధించిన తాజా గణాంకాలను జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వెల్లడించింది. 2024--25 నాటి అధికారిక లెక్కల ప్రకారం.. దేశవ్యాప్తంగా మొత్తం 21,49,252 మంది హెచ్ఐవీతో జీవిస్తున్నారు. రాష్ట్రాల వారీగా పరిశీలిస్తే, బాధితుల సంఖ్యలో మహారాష్ట్ర మొదటి స్థానంలో నిలవగా, తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలు వరుసగా రెండు, ఆరో స్థానాల్లో ఉన్నాయి.

అగ్రస్థానంలో మహారాష్ట్ర.. తర్వాతి స్థానాల్లో దక్షిణాది రాష్ట్రాలు :

దేశంలోనే అత్యధికంగా మహారాష్ట్రలో 3,68,023 హెచ్ఐవీ కేసులు నమోదయ్యాయి. ఈ జాబితాలో 2,76,633 కేసులతో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉంది. కర్ణాటక రాష్ట్రం 2,32,795 బాధితులతో మూడో స్థానాన్ని ఆక్రమించింది. ఈ మూడు రాష్ట్రాల్లోనే దేశంలోని మొత్తం కేసులలో అత్యధిక శాతం కేంద్రీకృతమై ఉండటం గమనార్హం.

తగ్గుతున్న కొత్త కేసులు:

పెరుగుతున్న చికిత్స

గత పదేళ్లతో పోలిస్తే దేశంలో కొత్తగా హెచ్ఐవీ బారిన పడుతున్న వారి సంఖ్య గణనీయంగా తగ్గుతోందని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న ఉచిత యాంటీ రిట్రోవైరల్ థెరపీ మందులు, అవగాహన సదస్సులు, బాధితులకు అందిస్తున్న పింఛన్లు మంచి ఫలితాలను ఇస్తున్నాయి. 2030 నాటికి దేశంలో ఎయిడ్స్ మహమ్మారిని పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా 'నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ప్రోగ్రామ్' ఐదో దశను ముమ్మరంగా అమలు చేస్తున్నాయి.

# మయూరి నగర్లో రూ.82 లక్షల సీసీ రోడ్డు పనులకు అరెకపూడి గాంధీ శంకుస్థాపన

**శేరిలింగంపల్లి అభివృద్ధే లక్ష్యమని PAC చైర్మన్ స్పష్టం**

**నాణ్యతతో పనులు పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులక ఆదేశాలు**

శేరిలింగంపల్లి, (బీఎన్ఎస్)

మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో రూ.82 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు PAC చైర్మన్ అరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అరెకపూడి గాంధీ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. కాలనీల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణంతో స్థానికులకు మెరుగైన రవాణా సౌకర్యం లభిస్తుందని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని చెప్పారు.

అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని, ఎక్కడా రాజీ పడకూడదని అధికారులకు సూచించారు.



# జిమ్‌లో గాయపడిన కేటీఆర్ తనయుడు హిమాన్షు..!!

గచ్చిబౌలి (బిఎన్ఎస్): భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కుమారుడు కల్వకుంట్ల హిమాన్షు రావు జిమ్‌లో వర్కవుట్ చేస్తుండగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆయన గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.



ఉన్నత విద్య కోసం అమెరికాలో ఉన్న హిమాన్షు ఇటీవలే భారత్‌కు వచ్చారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి హైదరాబాద్‌లో ఉంటున్న ఆయన మంగళవారం ఉదయం జిమ్‌లో వ్యాయామం చేస్తుండగా ముక్కుకు గాయమై రక్తస్రావం జరిగినట్లు సమాచారం. వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను ఏఐజీ ఆస్పత్రికి తరలించారు.

విషయం తెలుసుకున్న కేటీఆర్, ఆయన సతీమణి ఆస్పత్రికి చేరుకుని వైద్యులతో మాట్లాడారు. మాజీ మంత్రి హరీశ్‌రావు కూడా ఆస్పత్రికి వెళ్లి హిమాన్షు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.

హిమాన్షు ఆరోగ్యంపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలువురు పార్టీ నేతలు కూడా ఆస్పత్రికి చేరుకుంటున్నారు. అయితే హిమాన్షుకు స్వల్ప గాయం మాత్రమే అయ్యిందని, ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్య వర్గాల సమాచారం. ఆయన ఆరోగ్య పరిస్థితిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాక నేపథ్యంలో ఏఐజీ ఆస్పత్రి వద్ద పోలీసులు భద్రతను పెంచారు.

## పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి
# బాలయ్య ట్రస్ట్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

గచ్చిబౌలి (బీఎన్ఎస్): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో ఖాజాగూడ ప్రభుత్వ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బాలయ్య ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఖాజాగూడ సీనియర్ నాయకుడు సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆరవ తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు.



ఈ కార్యక్రమానికి గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు విద్యనే ఆయుధంగా భావించి కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో చదువుకుని మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, పాఠశాల, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

కార్యక్రమంలో ఎంఈఓ ఎస్. వెంకటయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ రెడ్డి, గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షుడు శివ సింగ్, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, సుధాకర్, అరుణ్ గౌడ్, రాజేష్, వినయ్, కృష్ణ, సాయి, రాజు, బాలకృష్ణ, దినకర్, భారతమ్మ, నిర్మలమ్మ, సుమన్, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ మండల వ్యాప్తంగా ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం
# పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

ధర్మసాగర్, జూలై 7(బీఎన్ఎస్)

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం సమీపంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నక్క ప్రవీణ్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి, ఎమ్మార్పీఎస్ ధర్మసాగర్ మండల ఇంచార్జ్ గంగారపు శ్రీనివాస్ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 32 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ సామాజిక న్యాయం, మాదిగల హక్కులు, సమానత్వం కోసం నిరంతరం ఉద్యమాలు సాగిస్తోందన్నారు. ఆరోగ్యశ్రీ, గుండెజబ్బుతో బాధపడే చిన్నారులకు ఉచిత శస్త్రచికిత్సలు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్లు, రేషన్ బియ్యం పెంపు, అమరవీరుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా వంటి పలు ప్రజా సమస్యల పరిష్కారంలో మందకృష్ణ మాదిగ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.





### ముప్పారం గ్రామంలో....

మండలంలోని ముప్పారం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గొల్లపల్లి అనిల్ మాదిగ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు.ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ అనంతరం జరిగిన సభలో గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక--వెంకట్, ఉపసర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ సామాజిక న్యాయం కోసం చేసిన సేవలను కొనియాడారు. అనంతరం అతిథులను శాలువాలతో సన్మానించారు.మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ఈ వేడుకల్లో ఎమ్మార్పీఎస్ జిల్లా, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మందకృష్ణ మాదిగకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## సత్తుపల్లి ఆర్టీఏ కార్యాలయంలో
# ఫోర్జరీ సంతకాలతో రిజిస్ట్రేషన్లు..?

సత్తుపల్లి, జూలై 07 (బీఎన్ఎస్)

ఖమ్మం జిల్లా సత్తుపల్లి మోటారు వాహనాల శాఖ (ఆర్టీఏ) కార్యాలయంలో సైలెంట్‌గా అక్రమాలు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనధికార వ్యక్తులు అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ, తామే అధికారిక ఏజెంట్లమని చెప్పి ప్రజలను మోసం చేస్తున్నట్లు ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.అసలు ఏజెంట్లకు అనుమతి ఎవరిచ్చారో అనే విషయాన్ని రేపటి సంచికలో చూద్దాం.అధికారాలు ఉన్నాయా అని ప్రశ్నించిన జర్నలిస్టులు, ప్రజా సంఘాల నేతలతో కొందరు దురుసుగా ప్రవర్తిస్తున్నారని సమాచారం. మరోవైపు లైసెన్స్‌లు, రిజిస్ట్రేషన్ల పునరుద్ధరణ వంటి పనులు ప్రజలు కార్యాలయానికి రాకుండానే పూర్తి చేస్తామని చెప్పి, ఫోర్జరీ సంతకాలతో రిజిస్ట్రేషన్లు నిర్వహిస్తున్నట్లు,ఏజెంట్లు వాహన యజమానులు లాగ సంతకాలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.




ఈ వ్యవహారంపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నిఘా ఏర్పాటు చేసి, మోటారు వాహనాల చట్టాన్ని కాపాడుతూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు

# ఇంధన ధరలు తగ్గించాలని ఖమ్మంలో నిరసన

ఖమ్మం, జూలై 7 (బీఎన్ఎస్)

పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించి, రవాణా రంగంలోని డ్రైవర్లు, కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అఖిల భారత రోడ్డు రవాణా కార్మికుల సమాఖ్య (సీఐటీయూ) జిల్లా అధ్యక్షుడు వై. విక్రమ్ డిమాండ్ చేశారు. అఖిల భారత కమిటీ పిలుపు మేరకు మంగళవారం ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద రవాణా కార్మికులు ప్లకార్డులతో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వై. విక్రమ్, జిల్లా కార్యదర్శి ఉపేందర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను పెంచుతూ ప్రజలపై అదనపు భారం మోపుతోందని విమర్శించారు. ఇంధన ధరల పెరుగుదలతో ఆటో, కారు, ట్రాక్టర్, లారీ డ్రైవర్ల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు కార్మిక కోడ్‌లను అమలు చేయడం ద్వారా కార్మిక హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. వెంటనే ఆ నాలుగు కార్మిక కోడ్‌లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకం వల్ల ఆటో కార్మికులు ఇప్పటికే ఉపాధి సమస్యలను ఎదుర్కొంటున్నారని, దీనికి తోడు ఇంధన ధరల పెరుగుదల వారిపై మరింత ఆర్థిక భారం మోపుతోందన్నారు.పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, రవాణా కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ధరావత్ రాందాస్, జిల్లా కమిటీ సభ్యులు గంగుల నరసయ్య, బీమా, ఉపేందర్, రవి, గాని, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, రాజారావు, నవీన్ తదితర రవాణా కార్మికులు పాల్గొన్నారు.

## జానపద కళాకారులకు ప్రాతినిధ్యం లేని
# 99 రోజుల 'ప్రజా కళలు' కార్యక్రమం

హైదరాబాద్, జూలై 7 (బీఎన్ఎస్)

రాష్ట్ర ప్రభుత్వం భాషా మరియు సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 99 రోజుల "ప్రజా కళలు" కార్యక్రమంలో జానపద, గిరిజన, సంప్రదాయ కళారూపాలకు తగిన ప్రాధాన్యం కల్పించలేదని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం, సకల కళల జేఏసీ తీవ్ర విమర్శలు గుప్పించాయి. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం, టీపీఎస్‌కే హాల్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ మేరకు ప్రభుత్వాన్ని ప్రశ్నించాయి.తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రజా కళలు, జానపద కళలు, గిరిజన కళలు, అంతరించిపోతున్న కళారూపాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, వాస్తవంగా రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది జానపద కళాకారులకు ఈ కార్యక్రమంలో అవకాశం కల్పించలేదని ఆరోపించారు. ప్రజల సొమ్ముతో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు సంబంధించిన ప్రతి రూపాయి ఖర్చుపై ప్రజలకు తెలుసుకునే హక్కు ఉందని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో సమాచార హక్కు చట్టం--2005 ప్రకారం భాషా మరియు సాంస్కృతిక శాఖకు వినతిపత్రాన్ని సమర్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ప్రభుత్వం ఎంత బడ్జెట్ కేటాయించింది, ఇప్పటివరకు ఎంత మొత్తం ఖర్చు చేసింది, ఏ జిల్లాల నుంచి ఎంతమంది కళాకారులను ఎంపిక చేశారు, ఏ కళారూపాలకు చెందిన వారికి అవకాశం కల్పించారు, ఎంపికకు అనుసరించిన ప్రమాణాలు ఏమిటి, ఎంపిక కమిటీలో ఎవరు ఉన్నారు, ఒక్కో కళాకారుడికి, కళాబృందానికి ఎంత పారితోషికం చెల్లించారు, కార్యక్రమానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు, కార్యాచరణ ప్రణాళిక, మూల్యాంకన నివేదిక, వినియోగ ధ్రువీకరణ పత్రాలను ఎందుకు బహిర్గతం చేయడం లేదనే అంశాలపై సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.సకల కళల జేఏసీ ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని సంప్రదాయ జానపద కళాకారులకు ప్రభుత్వం ఎంత మేరకు అవకాశాలు కల్పించిందో వెల్లడించాలని కోరారు.ప్రభుత్వ సాంస్కృతిక సారథి కళాకారులతో పాటు స్వతంత్ర ప్రజా, జానపద కళాకారులకు కూడా సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించకపోవడం అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. జేఏసీ ఉపాధ్యక్షుడు గురుజీ సాధు మహారాజ్ మాట్లాడుతూ, 99 రోజుల కార్యక్రమం నిజంగా ప్రజా కళల అభివృద్ధి కోసమే అయితే ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో వ్యవహరించి అన్ని వివరాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.జానపద సకల కళల వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు తాళ్లపల్లి సంధ్య మాట్లాడుతూ, జానపద కళాకారులను పక్కనపెట్టి "ప్రజా కళలు" పేరుతో కార్యక్రమాలు నిర్వహించడం ప్రజా కళల ఆత్మను అవమానించడమేనని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు తమకు ప్రదర్శనలకు అవకాశం కల్పించాలని పలుమార్లు కోరినా స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సాంస్కృతిక సంస్థల అభిప్రాయాలు, సూచనలతో కార్యక్రమాలు రూపొందించి అమలు చేయడం ఆనవాయితీగా ఉండేదని, ప్రస్తుతం ఆ విధానాన్ని పక్కనపెట్టారని నాయకులు ఆరోపించారు. ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించి అన్ని వర్గాల కళాకారులకు సమాన అవకాశాలు కల్పించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. విలేకరుల సమావేశం అనంతరం "జానపద కళలకు అవకాశం లేని 99 రోజుల ప్రజా కళలు కార్యక్రమం సిగ్గు సిగ్గు" అంటూ



ప్లకార్డులు ప్రదర్శిస్తూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పొన్నం రాజయ్య, కొల జనార్ధన్, వి. కురుమూర్తి, ఖాజా మొహీనుద్దీన్, దాట్ల నిర్మల, తాండ్ర స్వర్ణలతతో పాటు పలువురు జానపద కళాకారులు, సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ప్రాథమిక అభ్యాస సామర్థ్యాలను పెంపొందించాలి
## జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జనగామ, జూలై 7 (బీఎన్ఎస్)

విద్యార్థుల్లో ప్రాథమిక అభ్యాస నైపుణ్యాలను బలోపేతం చేయడంతో పాటు గణితంపై పట్టు, డిజిటల్ విద్య, క్రీడలు, పరిశుభ్రతకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. మంగళవారం లింగాల ఘనపురం మండలం నేలపోగుల గ్రామంలోని పీఎం శ్రీ ఎంపీయూపీఎస్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, గ్రంథాలయం, మధ్యాహ్న భోజనశాల, క్రీడా మైదానం తదితర విభాగాలను పరిశీలించారు. విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను స్వయంగా పరీక్షించి, ముఖ్యంగా గణితంలో ప్రాథమిక సూత్రాలపై పూర్తి అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. కంప్యూటర్ విద్యలో విద్యార్థులు మౌస్‌పైనే ఆధారపడకుండా కీబోర్డ్ ఆధారిత నైపుణ్యాలను అలవర్చుకోవాలని, ప్రొజెక్టర్ ద్వారా డిజిటల్ బోధనను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అలాగే సైన్స్ ల్యాబ్‌లో అవసరమైన పరికరాలు, ప్రపంచ పటం అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని సూచించారు. పాఠశాల ప్రాంగణంలో కిచెన్ గార్డెన్, బాస్కెట్‌బాల్ కోర్టు ఏర్పాటు చేయడంతో పాటు క్రీడా మైదానాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, మరుగుదొడ్లు, తరగతి గదులు, బ్లాక్‌బోర్డులు, ట్యూబ్‌లైట్లు వంటి మౌలిక వసతులను మెరుగుపర్చాలని ఆదేశించారు.

## హసన్‌పర్తిలో పాన్ షాపులపై పోలీసుల ఆకస్మిక తనిఖీలు
# గుట్కా, మాదకద్రవ్యాల విక్రయాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

హన్మకొండ/హసన్‌పర్తి, జూలై 7 (బీఎన్ఎస్)

హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని పాన్ షాపులు, కిరాణా దుకాణాల్లో మంగళవారం పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీఐ ఎ. మహేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల్లో నిషేధిత గుట్కాలు, పొగాకు ఉత్పత్తులు, మాదకద్రవ్యాలు నిల్వ ఉంచారా అనే అంశంపై క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ ఎ. మహేందర్ మాట్లాడుతూ.. యువత ఆరోగ్యాన్ని, భవిష్యత్తును దెబ్బతీసే గుట్కాలు, నికోటిన్ కలిగిన పొగాకు ఉత్పత్తులు, ఇతర మాదకద్రవ్యాలను విక్రయించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిషేధిత పదార్థాలను నిల్వ ఉంచినా, రహస్యంగా విక్రయించినా సంబంధిత షాపు యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన సెక్షన్ల కింద చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే పాఠశాలల పరిసర ప్రాంతాల్లో ఎవరైనా గుట్కాలు లేదా మాదకద్రవ్యాలను అక్రమంగా విక్రయిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ తనిఖీల్లో హసన్‌పర్తి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

